APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 29-12-2024 | సంపుటి : 15 | సంచిక : 169 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## కొత్త ఏడాదిలో మరింత దూకుడు

2లో



## సంక్రాంతి నుంచి రైతు భరోసా

2లో

- సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం
- రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తింపు
- రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



## ఎనుముల.. ఈ అనుమతులేల?

- అర్ధరాత్రి దాకా మద్యం అమ్మకాలెందుకు?
- ఒంటిగంట వరకు బార్ షాపులెందుకు?
- తప్పతాగి ప్రాణాల మీదకొస్తే బాధ్యులెవరు?
- పుష్ప-2 బెనిఫిట్ షో ఉదంతం మరిచితిరా?
- అల్లు అర్జున్ రాకవల్లే ప్రమాదమని రాద్ధాంతం!
- రేపు తాగిన వారిపైనే కేసులు, జరిమానాలు!
- ముందుగా అనుమతులి వ్వడం ఎందుకు?
- ఆనక అరెస్టులు, ఆపసోపాలు ఎందుకు?
- అధికారం ఉందని అడ్డగోలు తనమెందుకు?

**నమస్తే, నీలగిరివార్త ప్రత్యేకం :**

మొన్నటికి మొన్న పుష్ప-2 సినిమా విడుదల నేపథ్యంలో జరిగిన విషాద సంఘటన అందరికీ తెలిసిందే. ప్రభుత్వం, పోలీసులు, సినీపరిశ్రమ మధ్య పెద్ద రాద్ధాంతమే జరిగింది. ఈ ఘటనతో జ్ఞానోదయమైనట్లు ప్రభుత్వం ఇకమీదట బెనిఫిట్ షోలకు, టికెట్ ధరల పెంపునకు అనుమతులు ఇవ్వబోమని ప్రకటన కూడా చేసింది. తాజాగా అలాంటి తప్పే మరొకటి చేసింది. న్యూ ఇయర్ వేడుకల వేళ డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలకు అను మతులివ్వడమే కాకుండా



మిగతా 2లో...

## కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్! టీబీజేపీ ఎక్కడ?

- నూతన సంవత్సరంలో ఏ పార్టీ స్ట్రాటజీ ఏంటో?
- వచ్చేసారి ఎన్నికల నాటికి పార్టీల పరిస్థితేంటి?
- లోక్ సభ ఎన్నికల ఫలితాలు పూర్తి విభిన్నంగా?
- తొలిసారిగా ఓడినా గులాబీ పార్టీ జనంలోనే!
- బీజేపీ శ్రేణుల అందరి చూపు మాస్ లీడర్ పైనే!



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు రాష్ట్రంలో మూడు పార్టీల హోరాహోరు కనిపించింది. అప్పటి అధికార బీఆర్ఎస్ ను హామీల అమలు తీర-ంతో పాటు ప్రజా సమస్యలపై కాంగ్రెస్, బీజేపీలు నిత్యం విమర్శలు చేస్తూ ఆందోళనలతో జనానికి దగ్గరగా నిలిచారు. తర్వాత ఎన్నికల్లో నూ ఇదే వాతావరణం కనిపించింది. హోరాహోరీ అసెంబ్లీ పోరులో కాంగ్రెస్ విజేతగా నిలిచింది. గులాబీ పార్టీకి రెండో స్థానం దక్కింది. ఫలితాల్లో హైదరాబాద్‌కు పరిమితమైన ఎంఐఎం తర్వాత బీజేపీ నిలిచింది. అయితే గతంతో పోల్చితే కాషాయం పార్టీ ఈ ఎన్నికల్లో సీట్లతో పాటు ఓటింగ్ షేరును పెంచుకుంది. ఒక దశలో అధికారం సైతం దక్కించుకుంటామనే ధీమా వ్యక్తం చేసిన ఆ పార్టీ ఎన్నికలకు ముందు రాష్ట్ర చీఫ్ మార్పు ఫలితాలపై ప్రభావం చూపిందని చెప్పవచ్చు.

**లోక్ సభ ఎన్నికల ఫలితాలు పూర్తి విభిన్నంగా?**

ఆ వెంటనే వచ్చినలోక్ సభఎన్నికల్లో పోరు ముక్కోణం ఐనా క్షేత్రస్థాయిలో చేయి, పువ్వు అన్నట్లుగా సాగింది. అలాగే దేశమంతా మరోసారి మోడీ గాలి అంటూ సంకేతాలు రాగా రాష్ట్రంలో ఫలితాలు కూడా వాటినే ప్రతిబింబించేలా వచ్చాయి. కాంగ్రెస్, బీజేపీ చేరి సగం సీట్లు దక్కించుకోగా ఎప్పటిలాగే పాతబస్తీ సీటు ఎంఐఎం ఖాతాలో చేరింది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పక్షానికి పరిమితమైన బీఆర్ఎస్ ఒక్క సీటును కూడా గెలవలేక చతికిల పడింది. చాలా చోట్ల మూడో స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది.

**తొలిసారిగా ఓడినా గులాబీ పార్టీ జనంలోనే!**

పార్లమెంట్ ఎన్నికల్లో తొలిసారిగా గులాబీ పార్టీ ప్రాతినిధ్యం కోల్పోయింది. అయినా నిత్యం ప్రజల్లోనే ఉండేలా ఆ పార్టీ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. బీఆర్ ఎస్ చీఫ్ ఇంటికే పరిమితమైన మిగతా నేతలు కేటీఆర్, హరీష్ రావు వంటి వారు నిత్యం కాంగ్రెస్ హామీలను గుర్తు చేస్తూ ప్రజా సమస్యలపై తమదైన శైలిలో సర్కారు తీరును ఎండగడుతున్నారు. అయితే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు సమానమైన

మిగతా 2లో...



## మన్‌మోహన్‌సింగ్‌కు తుది వీడ్కోలు

- నిగమ్‌బోధ్ ఘాట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్
- ప్రధాని మోడీ, మంత్రులు, స్పీకర్ తదితరులు హాజరు
- కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. దిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్

మిగతా 2లో...

## మన్మోహన్‌ను భారతరత్నతో గౌరవించాలి

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వినతి

**హైదరాబాద్- నీలగిరివార్త :**



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను కేంద్ర ప్రభుత్వం భారతరత్నతో గౌరవించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టింది మన్మోహన్ సింగ్ అని

మిగతా 2లో...

**30న అసెంబ్లీ!** మన్మోహన్‌కు నివాళి 2లో...

## 31న దావత్‌లు బంద్ చేసుకోండి

- ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి
- యువతకు హరీష్‌రావు పిలుపు
- మెస్‌ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై మాజీ మంత్రి విమర్శలు




**హైదరాబాద్- నీలగిరివార్త :**

యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ బ్రిడ్జి స్కూల్‌లోని విద్యార్థులకు స్వెటర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు. చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసనసభ సాక్షిగా

మిగతా 2లో...

## డబ్బు చెల్లింపుతో నాకు సంబంధం లేదు!

- హైకోర్టులో కేటీఆర్ కౌంటర్ అఫిడవిట్
- ఫార్ములా ఈ-రేస్ కేసులో దూకుడు పెంచిన ఏసీబీ
- క్వాష్ పిటిషన్‌పై తాజాగా ఏసీబీ కౌంటర్ దాఖలు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

ఫార్ములా ఈ-రేస్ కేసులో ఏసీబీ దూకుడు పెంచింది. తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో ఇటీవలే కౌంటర్ దాఖలు చేసింది. అయితే, అందుకు కౌంటర్‌గా ఇవాళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హైకోర్టులో రిప్లై ఇస్తూ అఫిడవిట్ సమర్పించారు. ఆ అఫిడవిట్‌లో ఒప్పందాల అమలు, డబ్బు చెల్లింపుతో తనకు ఏమాత్రం సంబంధం లేదని వెల్లడించారు. ఒప్పందాల అమలు విధానపరమైన అంశాలను చూసే బాధ్యత మంత్రిగా తనది కాదని రిప్లై ఇచ్చారు. విదేశీ సంస్థకు నిధుల

మిగతా 2లో...



## మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలపై వివాదం

సంప్రదాయాలు పాటించలేదని కాంగ్రెస్ విమర్శలు

- 2లో...

## వైకాపా నేతలకు కళ్లు నెత్తికెక్కాయి

- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం
- ఇది వైకాపా రాజ్యం అనుకుంటున్నారా?
- గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుకు పరామర్శ
- దాడి గురించి ఆరా తీసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**కడప- నీలగిరివార్త :**

అహంకారంతో వైకాపా నేతలకు కళ్లు నెత్తికెక్కాయని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఘాటుగగా హెచ్చరించారు. ఇది కూటమి ప్రభుత్వం.. వైకాపా రాజ్యం అనుకుంటున్నారా.. ఖబడ్దార్. ఇష్టారాజ్యంగా చేయలేరు. మీ అహంకారం ఎలా అణచివే-యాలో మాకు తెలుసు. చేసి చూపిస్తాం. అధికారులపై దాడి చేస్తే తోలు తీస్తాం' అని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స

మిగతా 2లో...

## మా నాన్నను కాంగ్రెస్ అగౌరవపర్చింది

- సిడబ్ల్యూసిలో సంతాపం తెలపనేలేదు
- దివంగత ప్రణబ్ ముఖర్జీ కూతురు శర్మిష్టా ముఖర్జీ
- ఎక్స్ వేదికగా సూటిగా ప్రశ్నలు
- పివికి జరిగిన అవమానాన్ని మాత్రం ప్రశ్నించేదెవరు?



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల సమ-యంలో కాంగ్రెస్ పార్టీలో వివాదం చెలరేగింది. తన తండ్రి, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని కాంగ్రెస్ పార్టీ సరిగ్గా గౌరవించలేదని, ఆయన విషయంలో తీరని అన్యాయం చేశారని శర్మిష్టా ముఖర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నిజానికి

మిగతా 2లో...



## శతక్కొట్టిన నితీశ్‌కుమార్ రెడ్డి

మెల్‌బోర్న్ టెస్ట్‌లో రికార్డు శతకం

**మెల్‌బోర్న్ :**

తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొట్టాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా జట్టులోకి వచ్చిన అతడు మెల్‌బోర్న్ టెస్టులో జట్టును ఫాల్ ఆన్ గండం నుంచి బయటపడేశాడు. ఈక్రమంలో టెస్టు కెరీర్‌లో

మిగతా 2లో...

## కారు దిగి.. కంగారు!

- బీఆర్ఎస్‌ను వీడామన్న ఆవేదనలో పలువురు గులాబీలు
- అంతర్మథనంలో ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ నేతలు
- హస్తం పార్టీలో ప్రాధాన్యం దక్కలేదని గుసగుసలు
- పార్టీకి, ప్రజలకు దూరంగా ఉండాల్సిన పరిస్థితులు
- ఉమ్మడి జిల్లాలో పాత, కొత్త నేతల మధ్య విభేదాలు?
- పత్తా లేని ఇంద్రకరణ్ రెడ్డి, వేణుగోపాలచారి!
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నేతల అగచాట్లు





**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

ఇటు నుంచి అటు వెళ్లారు. అక్కడ మంచి పదవుల్లో కొనసాగారు. సరిగ్గా ఎన్నికల ముందు అటు నుంచి ఇటు వచ్చారు. ఐతే ఇక్కడే పరిస్థితి కాస్త ఇబ్బందికరంగా మారింది. మంత్రులుగా, ఎమ్మెల్యేలుగాఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాలను శాసించిననేతల రాజకీయ భవిష్యత్ ఇప్పుడు అయోమ-యంలో పడినట్లు కనిపిస్తోంది. కారు దిగి చేయి పట్టుకున్న నేతలకు చేయి అందించే వాళ్లు లేకుండా పోతున్నారా? సొంత పార్టీ నేతలే కాదు. జనాలు కూడా పట్టించుకోవడంలేదా? ఇంతకీ ఎవరా నేతలు ఏంటా కథ? ఆదిలాబాద్ కాంగ్రెస్‌ను వెంటాడుతున్న టెన్షన్ ఏంటి? బీఆర్ఎస్‌లో పదేళ్లపాటు అధికారం అనుభవించిన ఆ నేతలు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏకచత్రాధిపత్యం కొనసాగించారు. ఐతే 2023 ఎన్నికల ముందు కారు పార్టీని వీడి అధికార కాంగ్రెస్‌లో చేరారు. ఐతే ఇప్పుడు హస్తం పార్టీలో వారికి ఎలాంటి ప్రాధాన్యత దక్కడం లేదనే గుసగుసలు వినిపిస్తున్న నేపథ్యం. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి రెండు దఫాలు మంత్రిగా పనిచేసిన ఇంద్రకరణ్ రెడ్డితో పాటు ముథోల్, ఖానాపూర్, బోథ్, సిర్పూర్ ఎమ్మెల్యే లుగా పనిచేసిన విఠల్ రెడ్డి, రేఖా నాయక్, రాథోడ్ బాపూరావు, కోనేరు కోనప్పతో పాటు మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలచారి కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. రేఖానాయక్ అసెంబ్లీ ఎన్నికల టైమ్‌లోనే జంప్ చేయగా మిగిలిన నేతలు

మిగతా 2లో...

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త



తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం 29 -12-2024

03

## 'శివలీల' దాతృత్వం మహోన్నతం

- ప్రముఖుల మన్ననలను పొందుతున్న ఆమె సేవా కార్యక్రమాలు
- న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన
- దుప్పట్ల పంపిణీ అభినందనీయం : ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్





నీలగిరి వార్త నల్గొండ ప్రతినిధి

నల్లగొండ జిల్లాలో కనగల్లు మండలంలోని కనగల్లు గ్రామానికి చెందిన రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషియనర్ (ఆర్ఎంపీ),న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శివలీల దాతృత్వం మహోన్నతమైనదని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివర్ణించారు. ఆమె నిర్వర్తిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రముఖుల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పలు కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. ఎముకలు కొరికే చలికాలంలో పలు కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేసేందుకు ముందు కొచ్చిన దాతలకు ఆయన అభినందనలు తెలిపారు. దుప్పట్ల పంపిణీ కార్యక్రమ నిర్వహణ కోసం ఆర్థిక సహకారం అందజేసిన దాసోజు కృష్ణమా చారి- ఆర్ఎంపీ, భిక్షాల మహేష్ - ఆర్ఎంపీ, సామాజిక కార్యకర్త సిహెచ్ లక్ష్మీబాయి, బాల మాధవి, నాగమణి అభినందనీయులని, సామాజిక స్ఫూర్తి ప్రదాతలని కొనియాడారు. సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఈసీ మెంబర్ గా వ్యవహరిస్తున్న కంబాల శివలీల...కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అనేక కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రక్తదానం శిబిరాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. నల్లగొండ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఆమె సేవా కార్యక్రమాలను గుర్తించిన పలు సంస్థలు ఆమెను అబ్దుల్ కలాం, సర్దార్ వల్లభభాయ్ పటేల్, పుడమి రత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, సామాజిక సేవా రత్న, మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత, ఉత్తమ మహిళ, ఆదర్శ మహిళా, స్త్రీ శక్తి, సరోజినీ నాయుడు, సావిత్రి బాయ్ ఫూలే వంటి పురస్కారాలతో సత్కరించాయని అన్నారు. కంబాల శివలీలను మహిళామణులు ఆదర్శంగా తీసుకోవాలని హమీద్ షేక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాని, రాజేందర్, న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు .

## వరంగల్ జిల్లాలో డబ్ల్యూజేఐ ఆవిర్భావం



నీలగిరివార్త వరంగల్ బ్యూరో

వరంగల్: భారతీయ మజ్దూర్ సంఘ్ కు అనుబంధంగా ఏర్పడి పాత్రికేయుల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) వరంగల్ జిల్లాలో ఆవిర్భవించింది. స్థానిక బాల సముద్రంలో శనివారం జరిగిన సన్నాహక సమావేశానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. డబ్ల్యూజేఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరి కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య రామయ్యలు ఈ సమావేశంలో ప్రసంగించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ఇతర యూనియన్లు విఫలమయ్యాయని వారు ఆరోపించారు. అరవయ్యేళ్లుగా జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకుంటున్న సంఘాల వైఫల్యమే నేటి పాత్రికేయుల దుస్థితికి కారణమని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో నిఖార్సయిన సంఘంగా డబ్ల్యూజేఐ జాతీయ స్థాయిలో ఆవిర్భవించిందని పేర్కొన్నారు. 17 రాష్ట్రాలలో కార్యకలాపాలు నిర్వర్తిస్తూ పాత్రికేయుల సమస్యలపై పోరాడుతోందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పని చేసే విలేకరులకు ఏ ఆపద వచ్చినా డబ్ల్యూజేఐ అండగా ఉంటుందని తెలిపారు.

జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేసే డబ్ల్యూజేఐలో వరంగల్ జిల్లా జర్నలిస్టులు పెద్ద ఎత్తున చేరాలని కోరారు. కొద్ది రోజుల్లోనే తెలంగాణలో తాము అతి పెద్ద జర్నలిస్టు సంఘంగా ఆవిర్భవించగలమన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

**పాత్రికేయులకు పురస్కారాలు**

పాత్రికేయులను ప్రోత్సహించేందుకు జనవరిలో రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. జనవరి పదో తేదీలోగా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ సందర్భంగా పురస్కారాలకు సంబంధించిన బ్రోచర్ ను విడుదల చేశారు.

## సీపీఐపార్టీ ఇంచార్జి కడారి రాములు ఆధ్వర్యంలో కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి 45వ వర్ధంతి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బ్రిడ్జి ప్రక్కన గల అమరవీరుల స్థూపం వద్ద వేములవాడ నియోజకవర్గ సీపీఐపార్టీ ఇంచార్జి కడారి రాములు ఆధ్వర్యంలో కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి 45 వ వర్ధంతి నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇందుర్తి ఎంఎల్ఏ హుస్నాబాద్ ఎంఎల్ఏ గా కరీంనగర్ ఎంపీ గా రాజ్యసభ సభ్యుడిగా బద్దం ఎల్లారెడ్డి గెలిచారన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపిచ్చి పేద ప్రజలకు రైతులకు వేల ఎకరాల భూములు పంచిన ఘన చరిత్ర కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి గారిది అని ఆయన పోరాటాలు మరువలేనివని అన్నారు ఈ కార్యక్రమంలో వేములవాడ సిపిఐ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి ఎల్ల దేవరాజు శ్రీరాముల నర్సయ్య కోరేపు క్రాంతి ఎడవెల్లి శ్రీను పెంట మల్లయ్య నాగిని శ్రీను తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## పట్టాలి ఇవ్వాలని ఆర్డీవోకు తాసిల్దార్‌కు వినతి పత్రం

- కట్టకొమ్ముతండా వడ్డెర గ్రామస్తులు
- సర్వే నెంబర్ 123లో బండమీద 25 ఏళ్లుగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వడ్డెరలు
- ఇందిరమ్మ ఇళ్లకు పట్టాలు కంపల్సరీ?
- పట్టాలు లేకపోతే ఇండ్లు కోల్పోయే పరిస్థితి
- పట్టాలి ఇవ్వాలని ప్రాధేయ పడుతున్న వడ్డెరలు
- దయ చూపాలని వేడుకుంటున్న నాలుగు కుటుంబాలు
- ఎమ్మెల్యే బాలు నాయక్ చొరవ చూపించాలి

దేవరకొండ నీలగిరి వార్త





ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి బాసటగా నిలుస్తూ నిజమైన లబ్ధిదారులమైన తమకు ఇందిరమ్మ ఇండ్ల కోసం పట్టాలు అందించాలని వేడుకుంటున్నారు. దేవరకొండ మండలంలోని కట్ట కొమ్ముతాండ వడ్డెరలు.. కట్ట కొమ్ము తాండా గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర బస్తీలో 25 ఏళ్లుగా సర్వేనెంబర్ 123 భూమి లో బండమీద గుడిసెలు వేసుకొని జీవిస్తున్న సంపటి గంగ ,సంపటి పార్వతి, సంపటి కావేరి ,సంపటి పద్మ , లకు పట్టాలు అందించాలని కోరుతూ శనివారం కట్ట కొమ్ముతాండా సర్పంచ్ నేనావత్ శివయ్య నాయక్ స్థానిక ఆర్డిఓ రమణారెడ్డికి తాసిల్దార్ సంతోష్ కిరణ్‌కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం పట్టాలు కంపల్సరీ కావడంతో 25 ఏళ్లుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పట్టాలు లేకపోవడంతో ఇందిరమ్మ ఏళ్ళు కోల్పోయే పరిస్థితి వస్తుందని తక్షణమే రెవిన్యూ అధికారులు స్పందించి మానవతా దృక్పథంతో పట్టాలు అందించాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సైతం పట్టాలు అందించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నేనావత్ శివయ్య నాయక్ , సపావట్ గోవిందు, మాజీ వార్డు సభ్యుడు దండుగుల నరసింహ, సంపంగి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కొత్తగా విధుల్లోకి చేరిన కానిస్టేబుళ్లకు వారి విధి విధానాల గురించి క్షుణంగా తెలియజేయడం జరిగింది వార్షిక తనిఖీల్లో భాగంగా బాన్స్ వాడ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సింధు శర్మ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ సూచించారు. వార్షిక తనిఖీలో భాగంగా బాన్స్ వాడ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్‌ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు.

నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పి సత్యనారాయణ, బాన్సువాడ ఎస్ హెచ్ ఓ ఎం. అశోక్, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులు వేగవంతంగా, నాణ్యతతో, పక్కాగా నిర్వహించాలి




**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులు వేగవంతంగా, నాణ్యతతో, పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పారిశుధ్యం, త్రాగు నీరు, ఇంటి పన్ను వసూళ్లు, సి.సి. చార్జీలు, ట్రాక్టర్ నెలవారీ వాయిదాల చెల్లింపులు, కంపోస్టు ఎరువుల తయారు, భవన నిర్మాణాల అనుమతులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే, వనమహోత్సవం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, మహిళా శక్తి, అంశాలపై ఎంపిడిఒ లు, ఎంపీఒ లు, మిషన్ భగీరథ ఇంజనీర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతున్నదని, జనవరి 3 లోగా సర్వే పూర్తిచేయాలని అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సర్వే తీరును పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో 2,38,682 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటివరకు 1,39,194 సర్వే జరిగిందని, 62 శాతం మేర సర్వే పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని తెలిపారు. మురికి కాల్వల్లో చెత్తతో నీరు రోడ్లపైకి రాకుండా శుభ్ర పరచాలని తెలిపారు. దోమల వ్యాప్తి నివారణకై పిచికారి చేయాలనీ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరా, ఏమైనా లీకేజి ఉంటే ముందుగా శరచేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటిపన్ను వసూళ్లు చేయాలని వచ్చే జనవరి లోగా 100 శాతం పన్నులు వసూళ్లు చేయాలని తెలిపారు. సి.సి.చార్జీలు, ట్రాక్టర్ నెలవారీ బ్యాంకు కిస్తీలు చెల్లించాలని అన్నారు. ఇంటింటి చెత్త సేకరణ ద్వారా కంపోస్టు ఎరువును తయారు చేయాలని, అట్టి ఎరువును అవసరం మేరకు వినియోగించుకొని , మిగతాది విక్రయించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు, లే అవుట్ అనుమతులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇవ్వాలని, 45 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. వణమహోత్సవం కార్యక్రమం క్రింద బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తిచేసి, విత్తనాలు నాటాలని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద జాబ్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికీ పనులు కల్పించాలని, లేబర్ మొబైలైజేషన్ చేయాలని అన్నారు. వంద రోజుల పనిదినాలు కల్పించాలని తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమం క్రింద బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి క్రింద ఋణాలు మంజూరు చేయడం, తీసుకున్న రుణాలను వసూళ్లు చేయాలని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనం లను పరిశీలించి మొక్కల ఎదుగుదలకు వాటరింగ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మిషన్ భగీరథ, గృహ నిర్మాణం, ఎంపిడిఒ లు, ఎంపీఒ లు, గ్రామీణాభివృద్ధి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తమ కారుకు సైడ్ ఇవ్వనందుకు బైక్ మీద వెళుతున్న వ్యక్తిపై మద్యం మత్తులో తీవ్రమైన దాడి

- సూరారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ సింగన బోయిన ఐలయ్య పై దాడి
- టూవీలర్ బైక్, సెల్ఫోన్ రెండు తులాల బంగారం ఎత్తుకెళ్లిన దుండగులు





ఏల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 28



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ సింగన బోయిన ఐలయ్య వృత్తిరీత్యా ఎల్ఐసి ఏజెంట్ ధర్మసాగర్ లో పని నిమిత్తం వెళ్లి ఏల్కతుర్తి కి తిరిగి వస్తుండగా అటువైపు నుండే వస్తున్నటువంటి %ూ 03 ఖీ+% 2780 అనే కారుకు సైడ్ ఇవ్వనందున వెంబడించి మరీ దామెర గ్రామశివారులోని దామెర గ్రామ మాజీ సర్పంచ్ చల్లా రవీందర్ రెడ్డి ఇంటి సమీపంలో సుమారు నాలుగు గంటల సమయానికి విచక్షణ రైతంగా దాడి చేయడమే కాకుండా సెల్ఫోన్ టూ వీలర్ రెండు తులాల బంగారం దొంగిలించుకొని వెళ్ళిపోయినారని దాడి చేసిన వారు ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లి గ్రామానికి చెందినవారు అని వారు విపరీతమైన మద్యం తాగి ఉన్నారని దాడి జరిగిన అనంతరం స్థానిక ఏల్కతుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యగా దాడి జరిగిన స్థలం వద్దకు సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ ఇంచార్జ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సతీష్ వచ్చి విచారణ చేశారని సింగన బోయిన ఐలయ్య పత్రిక విలేకరులకు వివరించారు.

## జనగామలో జరుగుతున్న రజక రిజర్వేషన్ బహిరంగ సభను జయప్రదం చేయండి: దేవలూటి శంకర్



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 28.

నేడే డిసెంబర్ 29వ తేదీన ఆదివారం జనగామలో జరుగుతున్న రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ %ు% తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని బహిరంగ సభ జరుగుతున్నది. కావున రజకులందరూ పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని, ఆంధ్రప్రదేశ్ %ు% తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న రజకులందరూ భారీగా తరలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని రజక విద్య సేవ సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ %ు% తెలంగాణ, రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి. శంకర్ పిలుపునిచ్చారు. ఇప్పటికే 18 రాష్ట్రాలలో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ %ు% తెలంగాణ రాష్ట్రాల రజకులను కూడా ఎస్సీ జాబితాలో చేర్చాలని. ఆంధ్రప్రదేశ్ %ు% తెలంగాణ తెలుగు రాష్ట ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లను ఉన్నామని, దేవలూటి. శంకర్. ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ %ు% తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రజకులు విద్యా పరంగా, ఆర్థికముగా, ఉద్యోగల పరంగా, వెనుకబడి, ఉన్నారని, రజకులు పేదలుగా ఉన్నారని, రజకులను గుర్తించి ఎస్సీ జాబితాలో చేర్చాలని ఈ బహిరంగ సభ ద్వారా ఆంధ్రప్రదేశ్ %ు% తెలంగాణ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ లకు విజ్ఞప్తి చేస్తున్నామని దేవలూటి. శంకర్ శనివారం ప్రకటనలో తెలిపారు.

## గుండె శస్త్రచికిత్స చేసుకున్న వైసిపి కార్యకర్తను పరామర్శించిన వైసిపి ఇంచార్జి బుట్టా రేణుక



కర్నూల్ నీలిగిరి వార్త (28 డిసెంబర్)

నందవరం మండలం, హాలహర్వి గ్రామానికి చెందిన వైయస్ఆర్సీపీ నాయకులు బోయ శ్రీనివాసులు ఓమ్ని హాస్పిటల్ లో గుండె సంబంధిత శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న వైయస్ఆర్సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక, బుట్టా శివనీలకంఠ హాస్పిటల్కు చేరుకొని శ్రీనివాసులు ను పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో చర్చించి మరింత సమాచారం తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎల్.ఎల్.సి డైరెక్టర్ గడ్డం నారాయణ రెడ్డి బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు వీరుపాక్షి రెడ్డి శాంతి రాజు బజారి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తు

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతి జైన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకు నిర్వహించే పరీక్షకు ఫిబ్రవరి 1వ తేదీలోపు ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. 2025-26 సంవత్సర 5వ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు గాను ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు 100 రూపాయలు చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. మీ సేవలో దరఖాస్తు చేసుకునేందుకు సాధ్యం కానీ ఎడల స్థానికంగా ఉండే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునే క్రమంలో కులము, ఆదాయము, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ నంబర్ ను ఆన్లైన్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

ఈ విషయాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

## ఎస్సీ కుల గణన నుండి మాదాసి మాదారి కురవలను తొలగించాలని ప్రజాసంఘాల డిమాండ్





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (28 డిసెంబర్)

ఎమ్మిగనూరు పట్టణంలో డిప్యూటీ తాసిల్దార్ మాదాసి కురవలను మాదారి కురవలను ఎస్సీ కుల గణనలో నుండి తొలగించాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కదిరి కోట బతుకమ్మ, మరియు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు సుమాల చార్లెస్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ కులగనన జాబితాను ఈ నెలలో గ్రామ వార్డు సచివాలయాల బోర్డులలో ప్రదర్శించిన జాబితా నుండి మాదాసి కురువ మాదారి కురువల పేరుతో నమోదైన పేర్లను తొలగించి ఎస్సీలకు న్యాయం చేయాలని అలాగే ఈ ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం శ్రీకాకుళం జిల్లా కర్ణాటక మరియు మహారాష్ట్ర బెల్గాం ప్రాంతంలో మాత్రమే మాదాసి కురవలు ఉన్నారు. ఈ ప్రాంతంలో లేని మాదాసి కురవలకు మరియు మాదారి కురవలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేయకూడదని డిమాండ్ చేశారు. అలాగే విశ్రాంత ఐఏఎస్ అధికారి జేసి శర్మ గారి నివేదిక ప్రకారం 16 ఉప కులాలను తొలగించాలని అందులో ఈ మాదాసి కురవ మాదాసి కురవలను ఎస్సీ జాబితా నుండి తొలగించాలని ఆయన 2020 సంవత్సరంలోనే ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు తెలిపారు. అలాగే కర్నూలు జిల్లా గురజాల గ్రామంలో ఎస్సీ మాదిగ కులానికి చెందిన అబ్బాయి కురువ సామాజిక వర్గానికి చెందిన అమ్మాయి కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే ఆదోనిలో వీరు జీవనం సాగిస్తుండగా ఈ కులాంతర వివాహం మింగుడు పడని ఆడం స్మిత్ ను కక్షగట్టి కాపు కాసి నడిరోడ్డుపై నరికి చంపడం జరిగింది అన్నారు. ఇలా వివక్ష చూపిస్తున్నటువంటి కురవలకు ఎలా ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేస్తారని ప్రశ్నిస్తున్నారు. అలాగే మాదాసి కురువలను మదారి కురవలను ఎస్సీ కులగనన సర్వే నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ప్రతినిధి గుడికల్ రాజోలప్ప, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు కేఎస్ ప్రసన్నకుమార్, ఐపీఓఎల్ జిల్లా కార్యదర్శి చిన్ని ప్రసాద్, కలుగోట్ల యేసు రాజు, రాజు పాల్గొన్నారు.

## మురవాణి ఎంపియుపి ఆదర్శ పాఠశాల హెచ్ఎం పై చర్యలు తీసుకోవాలి

### ఆర్ పి ఎస్ ఎఫ్, ఆర్ యూ ఎస్ ఎఫ్



పెద్దకడూరు నీలగిరి వార్త (28 డిసెంబర్)

పెద్దకడూరు మండలం మురవాణి గ్రామం ఎంపియుపి ఆదర్శ పాఠశాలలో విధులను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హెచ్ఎం పై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డి ఈ ఓ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్ ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది మాట్లాడుతూ ఎచ్. మురవాణి గ్రామంలో ఎంపీయూపీ ఆదర్శ పాఠశాలలో హెచ్ఎమ్గా విధులు నిర్వహిస్తున్నరు,ఎమ్ ఆర్సి కార్యాలయనికి వెళ్తునట్టు చెప్పి తన వ్యక్తిగత పనులు పై తిరుగుతున్నారు అని గ్రామస్తులు తెలపగా దీని పై మేము పాఠశాలని సందర్శించిగా అప్పుడు హెచ్ ఎమ్ గారు లేకపోవడం, అక్కడ మిగతా టీచర్స్ ని అడగగా ఉదయం పదకొండు గంటలకు ఎమ్ ఆర్ సి కీ వెళ్లారు అని చెప్పారు మేము వెళ్ళినప్పుడు సమయం సుమారు రెండు గంటలకు పైగా అయినా కూడా అయినా ఇంత వరకు రాలేదు అని హెచ్ ఎమ్ గారికి ఫోన్లో సంప్రదించగా వారు స్పందించ లేదు అని కొద్దిసేపు తరువాత పాఠశాలకీ హెచ్ ఎమ్ రాగా విద్యార్థి సంఘాల గా మేము ప్రశ్నించగా గేట్ దెగ్గర నే మా పై దుర్భాషలాడుతూ మీరు విద్యార్థి సంఘాల అయితే నాకు ఏంటి నాకు అధికారులు, నాయకులు మద్దతు ఉంది మాపై అగ్రహం వ్యక్తం చేశారు . అక్కడ గ్రామస్తులు కూడా హెచ్ ఎమ్ గారి తీరుని చూసి ఆశ్చర్యపోయారు . అలాగే ఆ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం కూడా సరిగా లేదని గ్రామస్తులు తెలపారు. ఇప్పటికి అయినా హెచ్ ఎమ్ పై చర్యలు తీసుకోవాలి ని డిమాండ్ చేశారు. ఈ విషయం పై డిప్యూటీ డి ఈ ఓ స్పందించి విచారణ జరిపిస్తాం అని హామీ ఇచ్చారు.

## కుల గణనలో తప్పులుగా గుర్తిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేపిస్తాం

### జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ హెచ్చరిక



మంత్రాలయం నీలగిరి వార్త (28 డిసెంబర్)

వి తిమ్మాపురం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయాల్లో ఎస్సీ కుల గణన నివేదికలు తప్పుడుగా ఉన్నట్లు నా దగ్గర ఆధారాలు ఉన్నాయి. వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి జై భీమ్ ఎమ్మార్పీఎస్ సైనికులు అందరూ ఆయా గ్రామాల్లో ఉన్నటువంటి సచివాలయాల దగ్గరికి వెళ్లి,కురవలు మాదాసి కురువ, మాదారి కురువలమని ఎస్సీలుగా అక్రమంగా సర్టిఫికెట్లు తీసుకోవడం జరిగింది. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురవలు ఉన్నారు కానీ మాదాసి కురువ, మాదారి కురువలు లేరు. తక్షణమే ఆ సర్టిఫికెట్లను రద్దు చేపించి, మాల, మాదిగలను కొంతమంది అధికారులు ఆధిపత్య కులాల వారి మాట విని క్రిస్టియన్లని గుర్తిస్తున్నారు. వెంటనే వాటిని కూడా రద్దు చేపించి, షెడ్యూల్డ్ కులాల వారీగా గుర్తించేలా అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ... క్రిమిలేయర్ వర్తింప చేసే దిశగా ఎస్సీ వర్గీకరణను త్వరగా ఆమోదించుకునేలా కృషి చేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ అధికారైన తప్పుడు కులగణను చేపడితే ఆయా స్థానిక పోలీస్ స్టేషన్ లో వెళ్లి క్రిమినల్ కేసులు నమోదు చేపించాలని మాట్లాడడం జరిగింది.

## ఆర్టీసీ బస్టాండ్లో తినుబండారాలపై అధిక రేటు

### వికారాబాద్ ఆర్టిసి బస్టాండ్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలు విక్రయిస్తున్నారు.



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలోని ప్రధాన బస్టాండ్లలో తినుబండారాల నీటి బాటిల్ ప్రయాణికులు అడిగిన కంపెనీ ఇవ్వకుండా వేరే బ్రాండ్ అమ్ముతున్నారు. నాసిరకమైన కంపెనీ బ్రాండ్ లేకుండా విక్రయిస్తున్నారు. పై 20 రూపాయలు ధర ఉంటే 25 నుంచి 30 రూపాయలు విక్రయిస్తున్నారు. వ్యాపారాలు అధిక ధరకు ప్రయాణికుల జేబుకు చిల్లి పెడుతున్నారు. ఎమ్మార్పీ రేట్లకు అమ్మడం లేదని ప్రణీకులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నిఘవేయాలని ప్రజలు అంటున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల అవసరాలను ఆసరాగా చేసుకొని వాటర్ బాటిల్ బిస్కెట్ ప్యాకెట్లు ఇతరతులు తిను బండారాలు అధిక ధరలకు అమ్ముతున్నారు ఎమ్మార్పీ కంటే ఐదు రూపాయలు అదనంగా అమ్ముతున్నారు. తిను బండరాలుపై తయారు చేసిన తేదీ వేయకుండానే విక్రయిస్తున్నారు. గట్టిగా నిలదీసి అడుగుతే ఇష్టముంటే తీసుకో లేదంటే బయట తీసుకోపో అని ప్రయాణికులకు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి వివిధ గ్రామాల నుంచి వస్తున్న ప్రయాణికులకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

## 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలి

### టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి



నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ రైస్ మిల్ లో పనిచేసే దినసరి కూలీలకి 8 గంటల పని విధానం అమలు చేయాలని దినసరి కూలీలు,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు కి రెండవ డిమాండ్ నోటీస్ టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతితో కలిసి శుక్రవారం రాత్రి అందజేశారు. ఈ సందర్భంగా టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి మాట్లాడుతూ ఈనాడు పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా రైస్ మిల్లులలో పనిచేసే కార్మికులకు రోజు కూలితో పాటు అల్వెన్స్ పెంచాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. 10 గంటల నుంచి 12 వరకు మిల్లులో వివిధ పనులు చేస్తున్న కార్మికులు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని,రైస్ మిల్లులో ఎక్కువ మంది మహిళలు రోజు వారిగా పని చేస్తున్నారని,వారి ఇంటి వద్ద కూడా కుటుంబ పనులు చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని,మహిళా కూలీలను దృష్టిలో పెట్టుకొని ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని శీతల రోషపతి కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ దినసరి కూలీల టి యన్ టి యు సి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల కోటమ్మ, అమరవరపు స్వరూప, మున్ని,సుజాత, ఫాతిమా,వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖ సేవా తత్పరులు: ప్రముఖ వ్యాపారవేత్త రాజు మడిపడిగే



నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 28

నిజాంబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన పూల విట్టల్ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖ సేవా తత్పరులు ప్రముఖ వ్యాపారవేత్త రాజు మడిపాడిగే . ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఎవరికి ఏ అవసరం వచ్చినా వైశ్యులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అనునిత్యం అందరికి అందుబాటులో ఉంటానని తెలియజేయడం జరిగింది.

## నిజాంబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ఎన్నికైన పూల విట్టల్‌కు శుభాకాంక్షలు

### నీలకంఠేశ్వర ఆలయ మాజీ చైర్మన్ కొవ్వూరి జగన్ మరియు సంపత్



నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 28

నిజాంబాద్ పట్టణంలో ఆర్యవైశ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాజీ ఆర్యవైశ్య అగ్ర నేత కొవ్వూరి జగన్ మరియు కౌసువ సంపత్ పూల విట్టల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శివసదనం ప్రాంగణంలో కళ్యాణ మండపం పనులు ప్రారంభం





పెద్దదోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 28.

పెద్దదోర్నాల మండలంలోని శివసదనం ప్రాంగణంలో కళ్యాణ మండపం పనులు శనివారముప్రారంభించారు. మండల కేంద్రమైన పెద్ద పెద్దదోర్నాల్లో కళ్యాణ మండపం నిర్మాణానికి శ్రీశైల దేవస్థానం నిధులతో పనులు ప్రారంభించారు. కళ్యాణ మండపం త్వరలోనే పూర్తి అయితే దోర్నాల మండలంలోని అన్ని గ్రామాల ప్రాంత ప్రజలకు శ్రీశైలం దేవస్థానం కళ్యాణ మండపము అందుబాటులో ఉంటుంది. కావున కళ్యాణ మండపాన్ని కాంట్రాక్టర్ తొందరగా పూర్తి చేయాలి.

## 480 క్వాటర్ బాటిల్, 12 బీర్లు స్వాధీనం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 28.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, రాబడిన సమాచారం మేరకు,పెద్ద బొమ్మలాపురం గ్రామంలో బెల్ట్ షాప్ రన్ చేస్తున్న కంచర్ల. చెన్నకేశవులు అనే అతను వద్దనుండి 480 క్వాటర్ బాటిల్స్ మరియు 12 బీర్లు స్వాధీనం చేసుకొని, అతని మీద కేసు రిజిస్టర్ చేసి మార్కాపురం కోర్టులో హాజరు చేసి జైలుకు పంపించడం జరిగిందని పెద్ద దోర్నాల ఎస్.ఐ. వి.మహేష్ శనివారం తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలి

### టి ఎస్ యు టి ఎఫ్ నవాబుపేట మండల అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్య దర్శి పరమేశ్వర్ డిమాండ్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

గత 18 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని నిరవదిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి వెంటనే సమ్మె విరమింప చేయాలనీ నవాబుపేట టి ఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వారు సమ్మె లో ఉండడం వల్ల పేద విద్యార్థుల చదువులకు ఇబ్బంది కలుగుతుందని, అదే విదంగా ఎంఆర్సి నిర్వహణ కుంటు పడిందని వాపోయారు.వారి ప్రధాన సమస్యలైన టైం స్కెలు రెగ్యులరైజే షన్, వంటి సమస్యలపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకొని సమ్మె విరమింప జేయాలనీ కోరారు..

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్న ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలను పరామర్శ

### మార్కెట్ కమిటి చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ...



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలం లోని ఆడివిలింగాల గ్రామానికి చెందిన శివగారి గంగవ్వ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి గ్రామానికి వెళ్లి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ. ఆయనతో పాటు మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,ఆడివిలింగాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగరాజు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు..

## స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు తుది జాబితా జనవరి 6న ప్రకటించబడును.

### ఎస్.రాజేశ్వర్ వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం లో ఎస్.రాజేశ్వర్ వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి సమావేశాన్ని నిర్వహించినారు ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరుగా నమోదు చేసుకున్న పట్టభద్రుల మరియు టీచర్స్ ఓటరు తుది జాబితాను డిసెంబర్ నెల 30న ప్రకటించ బడునని అన్నారు స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు జాబితాను జనవరి 6 న ప్రకటించబడునన్నారు ఇట్టి సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పొలాస నరేందర్ మైలారము రాము బీఆర్ఎస్ పార్టీ పిన్నింటి హన్మాండ్లు బీజేపీ పార్టీ రామస్వామి గౌడ్ టిడిపి నేతల తో పాటుగా తహశీల్దార్ మహేశ్వర్ మరియు ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరం: ఎంఎల్ఏ మదన్ మోహన్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

గాంధారీ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు %d% కార్యకర్తలతో కలిసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతు 2 నిమిషాల పాటు మౌనం పాటించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ . ఈ సందర్భంగా మదన్ మోహన్ గారు మాట్లాడుతూ దేశాన్ని ఆర్థికంగా కొత్త పుంతలు తొక్కించిన నేత... శ్రీ మన్మోహన్ సింగ్ అని అన్నారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు ఆద్యులలో ఒకరు శ్రీ మన్మోహన్ సింగ్ . రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, యూజీసీ ఛైర్మన్ గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. శ్రీ మన్మోహన్ సింగ్ గారు హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కింది. ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవి అని తెలిపారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని ఎటువంటి సమస్య లేకుండా నడిపిన సమర్థ నాయకుడు మన్మోహన్ సింగ్ గారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషించి... మన రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన మహానుభావుడాయన విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి రాగా... అవి నేటికీ ఉపయోగపడుతున్న విషయం తెలిసిందే.నేడు భౌతికంగా మన్మోహన్ సింగ్ మనకి దూరమైన... ఆయన ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ కార్యకర్తలందరం పునరంకితమవుతాం అని తెలిపారు.

## మైనర్ డ్రైవింగ్ చేస్తూ వ్యక్తి మరణానికి కారణం అయిన మైనర్ బాలుడిని జువెనైల్ హెూమ్‌కు తరలింపు

### మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై వాహన యజమానులపై క్రిమినల్ కేసులు.

### చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు.

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రుద్రంగి మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో తేదీ 18 డిసెంబర్ రోజున రెండు ద్విచక్ర వాహనలు ఢీకొనడంతో కంటే రాములు వయసు 72 అనే వ్యక్తి మరణించగా కంటే నర్సయ్య రెడ్డి ఫిర్యాదు మేరకు మైనర్ కు ద్విచక్ర వాహనం ఇచ్చిన మైనర్ వ్యక్తి తల్లి పై కేసు నమోదు చేసి గతంలో రిమాండ్ కి తరలించడం జరిగిందని అలాగే ఈరోజు మైనర్ బాలుడిని జిల్లా ప్రొబేషనరీ అధికారి మరియు జువెనైల్ బోర్డు ముందు ప్రవేశ పెట్టగా జువెనైల్ బోర్డు ఛైర్మన్ ఆదేశాలతో మైనర్ బాలుడిని జువెనైల్ హెూమ్ కు తరలించడం జరిగిందని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు జిల్లాలో మైనర్ డ్రైవింగ్ పై తరచు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందని మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై వాహన యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## 1న జరిగే ఏఐసీటియు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



సంఘటిత అసంఘటిత కార్మికుల అనుబంధం సంగమైనటువంటి ఎఐసిటియు రాష్ట్ర మహాసభలు జనవరి 1వ తేదీన మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలంలో జరుగుతున్న నేపథ్యంలో కామారెడ్డి జిల్లా నుంచి భవన నిర్మాణ కార్మికులు ఇతర రంగాల కార్మికులు పెద్ద ఎత్తున వెళ్లి మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా నాయకులు జబ్బర్ నాయక్ ఖైరతాలి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు రోజున కార్మిక కర్షక చట్టాలను రద్దు చేయాలని ఆలోచనతో ముందుకెళు న్నాయని వాటిని తిప్పి కొట్టాలని ఈ మహాసభలు దోహదపడతాయని అటువంటి చర్చ మహాసభలో జరిగి ప్రభుత్వ%శీ% పైన ఒత్తిడి తెచ్చి కార్మిక హక్కులను కాల రాసిన ప్రభుత్వాలపై ఉద్యమాలు చేయడానికి మార్గ నిర్దేశం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కావున కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులు అందరూ పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాజు గంగరాజు రమేష్ గంగాధర్ కొమరన్న తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ఆర్టీసీ డిపోకు మరిన్ని బస్సులు అవసరం

### తాగునీటి సౌకర్యం త్వరలోనే కల్పిస్తాం

### కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత ప్రయాణికులరద్దీ పెరిగిందని దీంతో కామారెడ్డి ఆర్టీసీ బస్ డిపోలో ఉన్న బస్సులు సరిపోవడం లేదని మరిన్ని బస్సులు అవసరమని కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర అన్నారు. ఆమె శనివారం మాట్లాడుతూ.. కామారెడ్డి డిపోలో 124 బస్సులు ఉన్నాయని ఇందులో 79 ఆర్టీసీ కార్పొరేషన్కు చెందినవని, 45 ప్రైవేట్ ఎయిర్బస్సులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఈ బస్సులు అన్నీ కూడా వివిధ రోడ్లలో నడుస్తున్నాయని, హైదరాబాద్ కి ప్రతిరోజు డీలక్స్ 28 బస్సులు, సూపర్ లగ్జరీ ఎనిమిది బస్సులు, డీలక్స్ బస్సులు 20 నడుస్తున్నయన్నారు. కామారెడ్డి నుండి వేములవాడ, కాళేశ్వరం, భద్రాచలం తదితర పుణ్యక్షేత్రాలకు ప్రతిరోజు కామారెడ్డి డిపో నుండి బస్సులు కొనసాగుతున్నాయన్నారు. కామారెడ్డి డిపోలో శిక్షణ ఉన్న డ్రైవర్లు ఉన్నారని సంస్థ అభివృద్ధి కోసం వారు సాయశక్తుల కృషి చేస్తున్నారన్నారు. వివిధ పండుగ సందర్భాలలో కామారెడ్డి ఆర్టీసీ డిపో పరిధిలో ప్రతిరోజు మహాలక్ష్మి పథకం ద్వారా ఒక్క రోజుకు 14 లక్షల వరకు ఆదాయం వస్తుందన్నారు. ప్రస్తుతం బస్సులు సరిపోవడం లేదని ఆర్టీసీ ఉన్నత అధికారులను తమకు ఇంకా పదిహేను పల్లె వెలుగు బస్సులు అవసరం ఉన్నాయని కోరడం జరిగిందని త్వరలోనే అవి కామారెడ్డికి రావడం జరుగుతుందన్నారు. కండక్టర్లు, డ్రైవర్లు సమన్వయంతో పని చేస్తున్నారని, మహాలక్ష్మి వచ్చిన తర్వాత మా సిబ్బందిలో ఉత్సాహం పెరిగిందన్నారు. మహాలక్ష్మి వచ్చిన తర్వాత మా కండక్టర్, డ్రైవర్లకు ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందన్నారు. వారు ఎంత రద్దీ ఉన్నా ఉత్సాహంగానే విధుల్లో కొనసాగుతున్నారని ఆమె పేర్కొన్నారు. డిపోలో 200 మంది కండక్టర్లు 170 మంది డ్రైవలు ప్రస్తుతం విధుల్లో కొనసాగుతున్నారని ఆమె పేర్కొన్నారు. తాగునీటి వసతి గురించి పప్రశ్నించగా తమ బస్టాండ్, డిపో పరిధిలో రెండు బోర్లను మంజూరు చేయాలని ఉన్నతాధికారులను కోరడం జరిగిందని త్వరలోనే ఆ బోర్లను వేసి తాగు నీటి కొరతను తీరుస్తామన్నారు. ప్రస్తుతం ప్రతిరోజు రెండు ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించి వ్యక్తిగత మరుగుదొడ్లకు వాడడం జరుగుతుందన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### మున్సిపల్ కార్మిక సంఘం (సీఐటీయూ )

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



మున్సిపల్ కార్మికుల సమస్యలపైన శనివారం మున్సిపల్ కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు రాజనర్స్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ పెండింగ్ డబ్బులు కార్మికుల అకౌంట్లో జమ చేయాలని, మున్సిపల్ కార్మికులకు కేటగిరి వారిగా జీవో నెం 60 ప్రకారం పెరిగిన జీతాలు ఇవ్వాలని తదితర డిమాండ్లపై వినతి ఇవ్వడం జరిగిందన్నారు.4, 5 తేదీల్లో మున్సిపల్ ముందు దీక్షలు..రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా జనవరి 4.5 తేదీలలో 48 గంటల మున్సిపల్ కార్యాలయం ముందు దీక్షలు ఉంటాయని, అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే 6వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు. జనవరి 27 తర్వాత మున్సిపల్ కార్మికుల పర్మెంటు కనీస వేతనాలు 26 రూపాయలు పరిష్కారం కాకపోతే సమ్మెలకు పోతామని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దీనికి సానుకూలంగా స్పందిస్తూ చైర్పర్సన్ రెండు, మూడు రోజుల్లో మీ జీతాలు అందే విధంగా చూస్తామని, దాంతోపాటు పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కార్మికుల అకౌంట్లో జమ అయ్యేవిధంగా చేస్తామని స్థానిక సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మహబూబ్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్, కాత్రియాల ప్రభు, దీపక్, శివరాజవ్వ, గంగాధర్, జ్యోతి, రవి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో తీరనున్న కరెంట్ కష్టాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



జిల్లా కేంద్రమైన కామారెడ్డికి మరో 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో ఉన్న సబ్ స్టేషన్ లపై లోడ్ ఎక్కువ పడటంతో పాటు..చుట్టు పక్కల గ్రామాల్లో ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు కామారెడ్డి సబ్ స్టేషన్ నుండి కరెంటు ఇవ్వడం ద్వారా కామారెడ్డి పట్టణానికి కరెంట్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. దీంతో తాను ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు.. వరంగల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తో మాట్లాడి కామారెడ్డి పట్టణానికి నూతనంగా 33-11 కె.వి సబ్ స్టేషన్ మంజూరు చేయించినట్లు తెలిపారు. దీంతో కామారెడ్డి పట్టణానికి రాబోయే 25 సంవత్సరాల వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా పోతుందన్నారు. 33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని కూడా విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించారని చెప్పారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు మూడు నెలల లోపు సబ్ స్టేషన్ అందుబాటులోకి వస్తుందన్నారు.

## సివిల్ సప్లై అధికారికి నిరువధిక సమ్మె నోటీసు అందజేత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:




కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సివిల్ సప్లై హమాలీ ఏఐటియుసి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సివిల్ సప్లై హమాలి జిల్లా అధికారి బిక్షపతి కి నిరవధిక సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి. బాలరాజు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన సివిల్ సప్లై హమాలీలు సివిల్ సప్లై కమిషనర్ ఆఫీస్ ముందు హైదరాబాదులో ధర్నా నిర్వహించడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా సివిల్ సప్లై హమీలకు జీవో ఇవ్వాలని రెండు సంవత్సరాలకు ఓసారి ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని ఈఎస్ఐ పిఎఫ్ ఇవ్వాలని మహిళా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని పెరిగిన ధరలు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు గత ప్రభుత్వము ఈ ప్రభుత్వం సంవత్సరం అవుతున్న పెంచలేదని కావున రాష్ట్రవ్యాప్తంగా ఒకటవ తారీఖు జనవరి నుండి నిర్వాధిక సమ్మెకు వెళుతున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బాలరాజ్ అన్నారు. అట్లాగే నిరుపేదలకు అందించే రేషన్ బియ్యాన్ని ప్రభుత్వము నిరుపేదలపై ఎలాంటి ప్రేమ లేదని నిరుపేదలపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే వెంటనే హమాలీల ఎగుమతి దిగుమతి రేట్లు పెంచి వెంటనే జీవో ఇవ్వాలని ఆయన అన్నారు. లేకుంటే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వంచవలసిందని ఆయన అన్నారు. జిల్లాలో అనేక సంవత్సరాలు అవుతున్న హమాలీల సొంతబోదాం లేక కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని అందుకని ఒకటో తారీకు జనవరి నుండి నిర్వాధిక సమ్మెకు వెళ్లడం జరుగుతుందని జిల్లా అధికారులకు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్ ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్ బాజీ మైపాల్ చిన్నయ్య పాల్గొన్నారు.

## రాజన్న ను దర్శించుకున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జెనరల్ మేనేజర్ రాజేష్ కుమార్




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వాదం ఇచ్చారు ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు వారి వెంట శ్రీకాంత్ చారి రాజేందర్ ఆలయ మరియు బ్యాంకు సిబ్బంది ఉన్నారు.

## మల్కాపేట గ్రామంలో పోలీస్ మీకోసం కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూ డయల్ 100 పై అవగాహన కలిగి ఉండాలని చందుర్తి సర్కిల్ సిఐ జి వెంకటేశ్వర్లు ప్రజలకు సూచించారు. కోనరావుపేట మండలం మల్కపేట గ్రామం లో పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అపరిచితుల ద్వారా వచ్చే ఎస్ఎంఎస్ ఈమెయిల్స్ వాట్సాప్ లో ద్వారా వచ్చే బ్లూ కలర్ లింకులను క్లిక్ చేస్తే మీ మొబైల్ లోని డాటా మొత్తం సైబర్ నేరగల చేతుల్లోకి పోతుందని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవదని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు డ్రంక్ అండ్ డ్రైవ్ సీసీ కెమెరాల ఏర్పాటు రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఒకవేళ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిసి యువజన సంక్షేమ సంఘం వేములవాడ వార్డు శాఖ అధ్యక్షులు నియామకం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి ( దేవదాస్)

రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ యువజన సంక్షేమ సంఘం వేములవాడ పట్టణ వార్డు శాఖ అధ్యక్షుల నియామకం వేములవాడ పట్టణ కేంద్రంలో శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ సమక్షంలో పట్టణ అధ్యక్షుడు మంత సందీప్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని 27 వార్డులకు వార్డు శాఖ అధ్యక్షులను నియమించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ యువజన సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి అమరగొండ అజయ్ పాల్గొన్నారు.

## విష సర్పాలతో విసుగు చెందుతున్న ఆరెపల్లి గ్రామస్తులు

### నిత్యం ప్రాణ భయంతో గ్రామస్తులు

### అరచేతిలో ప్రాణాలు.. పట్టనట్లు అధికారులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లి గ్రామంలోనీ ఇళ్లలోకి తరచూ పాములు వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు శనివారం ఇళ్లలోకి కొండ చిలువ ప్రవేశించింది గ్రామస్తులు భయాందోళనకు గురై పామును కర్రలతో కొట్టి చంపేశారు మీడ్ మానేరు జలాశయం బ్యాక్ వాటర్ ఇళ్ల వరకు చేరడంతో నీటిలో నుండి తరచూ పాములు వస్తున్నాయని అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవట్లేదని ఆవేదన చెందుతున్నారు. ఆరేపల్లి గ్రామాన్ని పాక్షిక పంపు గ్రామంగా ప్రకటించడంతో గ్రామంలోకి మిడ్ మానేరు నీటిలో ఇళ్ళు మునిగిపోయి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెంటనే అరేపల్లి గ్రామాన్ని పూర్తి ముంపు గ్రామంగా ప్రకటించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కొడాలి రవికుమార్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

28 - 12 - 24 నాడు హైదర్ నగర్ డివిజన్ లోని కొడాలి రవికుమార్ ఆద్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమము భాగ్యనగర్ ఫేస్ - 3లో శనివారం నాడు ఉదయం 10.00 గ. లకు ప్రారంభమైంది . టిడిపి కార్యకర్తలు అభిమానులు సభ్యత్వ నమోదు ని పెద్ద ఎత్తున తీసుకోవడం జరిగిందని తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు హైదర్ నగర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం . టిడిపి కొడాలి రవికుమార్ యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్టు వెంకట్ , శ్రీధర్ , శేఖర్ , కృష్ణ , షేశాంక్ , మస్తాన్ , రాధాకృష్ణ , మోహన్ రావ్ మల్లీశ్వరి , సుబ్బారావు , సత్తిబాబు , కన్నారావు , సూరిబాబు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా పిజెఆర్ వర్దంతి.. ఆయన సేవలు మరువలేనివి

### శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కార్మిక నాయకుడు పేదల పెన్నిది తెలంగాణ ఉద్యమ కారుడు స్వర్గీయ పి. జనార్ధన్ రెడ్డి వర్దంతి సందర్భంగా ఆ మహా నీయుడికి నివాళులు అర్పిస్తూ ఆయన చిత్ర పటానికి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పా ర్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ పిజెఆర్ సేవలు నేటి తరం నాయకులకు ఆదర్శం అని కొనియాడారు నల్ల గండ్ల మాజీ వార్డు మెంబర్ బొల్లం పల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో పదవులు ప్రాతినిధ్యం వహించి ప్రజలకు సేవ చేయడం లో ముందు ఉండే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, గిరి, గపూర్ భాయ్, ప్రసాదు, శివ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా సామాజిక తనిఖీ



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 28

మునగాల:మొక్కుబడిగా సామాజిక తనిఖీ నిర్వహించిన సంఘటన మునగాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే సామాజిక తనిఖీ 15 విడత శనివారం ఎంపీడీవో కార్యాలయం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారుల సమాచారం లోపించడంతో అధికారులు ఉపాధి హామీ సిబ్బంది సర్వే సిబ్బంది హాజరయ్యారు. సామాజిక తనిఖీపై అధికారుల నుంచి ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో సమావేశం హాజరు కాలేదని పలువురు గ్రామస్తులు తెలుపుతున్నారు. మార్చి 2023 నుంచి మార్చి 2024 వరకు నిర్వహించిన పనులపై కులం కుశంగా చర్చలు జరుపుతున్న తరుణంలో సామాజికతనికి ప్రజా వేదికగా మారాల్సిన సమయంలో ప్రజలు రాకపోవడంత జరిగిన పనులు అవకతవకలపై మొక్కుబడిగా సమావేశం నిర్వహించి ముగింపు చేశారు. దీంతో ఉపాధి హామీ సిబ్బంది ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. అవకతవకలపై ఎలాంటి ఒత్తిడి లేకపోవడంతో అధికారుల మధ్య ఉపాధి హామీ సిబ్బంది మధ్య సమావేశం ఏదేమైనాప్పటికీ సమావేశం బహిరంగంగా ప్రజల మధ్యన నిర్వహించాల్సి ఉండగా కప్పి పెడుతూ ఉపాధి హామీ సిబ్బందికి ఉన్నత అధికారుల మద్దతు లభించిందని ప్రజలు గుసగుసలాడుతున్నారు.మండల ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా అధికారి సమక్షంలో ఈసమావేశ నిర్వహించడం గమనార్హం. ఈ విషయమై జిల్లాఉన్నత అధికారులు సమగ్ర నివేదిక అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో బుగ్గగండి రోడ్డుకు బిటి రోడ్డు మోక్షం

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి నియోజకవర్గం: గాంధారి మండలం పెద్ద పోతంగల్ మరియు మేడిపల్లి గ్రామాల మధ్య ఉన్న బుగ్గగండి రోడ్డు గుంతలమయం కావడంతో గ్రామస్థులు ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి దృష్టికి తీసుకురాగా ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందించి అధికారులతో మాట్లాడగా కాంట్రాక్టర్ సమస్య వల్ల రోడ్ నిర్మాణ పనులు మధ్యలోనే అడిగిపోవడం జరిగింది అని తెలిపారు. మదన్ మోహన్ గారు పెండింగ్ బిల్లుల సమస్య పై కాంట్రాక్టర్ తో మాట్లాడి 14 కోట్ల విలువ అయిన బుగ్గ గండి రోడ్డు, బిటి రోడ్డు పనులు కొరకు 2 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ఈరోజు బీటీ రోడ్ పనులు ప్రారంభించడం జరిగింది.



## పెండింగులో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలి

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొడాలి రవికుమార్ టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీరామోజు శివ కుమార్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిల మొత్తాన్ని విడుదల చేయాలని గురుకుల పాఠశాల్లలో, బీసీ, ఎస్సీ ,ఎస్టీ, హాస్టల్ లో వసతులు పెంచాలి అని ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేం దర్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొడాలి రవికుమార్ టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీరామోజు శివకుమార్ విజ్ఞప్తి చేశారు .

టిఆర్ఎస్ ప్రభుత్వం 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఫీజుబకాయలను విడు దల చేయకపోవడంతో విద్యార్థులు కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులు యాజమాన్యాలు తీవ్రమైన ఇబ్బం దులను ఎదుర్కోవడం జరుగుతుందని కోర్సులు పూర్తయిన విద్యార్థులు వారికి సంబంధించిన సర్టిఫికెట్లను కూడా పొందలేనటువంటి పరిస్థితులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న పూర్తి ఫీజు బకాయిలను విడుదల చేయాలని అన్నారు.దీని కారణంగా పేద బడుగు బలహీన వర్గాల వారు చదువుకునే ప్రైవేట్ కళాశాలలు మూతపడే అవకాశం ఉందని విద్యార్థులు ఉన్నత విద్యకు కూడా దూరం కావడం జరుగుతుందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరు కారణంగానే ఈ పరిస్థితులు రాష్ట్రవ్యాప్తంగా నెలకొని ఉన్నాయని దానిని సరిదిద్దాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ పైన ఉందని తెలియజేశారు.కలిసిన వారిలో టీ.ఎన్.ఎస్.ఎఫ్ చేవెళ్ల పార్లమెంట్ సీనియర్ నాయకులు సందీప్, సాయిరామ్, సిరాజ్, ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా జనార్దన్ రెడ్డి వర్ధంతి

### నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్.వెంకటేష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మాజీ.మంత్రివర్యులు పి.జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల శ్రీకృష్ణ కాలనీలో ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో కాలని వాసులతో కలిసి పి.జనార్దన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుర్పించిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్

అనంతరం ఆయన మాట్లాడుతూ పి జనార్దన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల నాయకుడు హైదరాబాద్ చుట్టుపక్కల ఎంతో మంది పేదలకు గూడు నీడ కల్పించిన గొప్ప వ్యక్తి ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటూ సమస్యలపై పోరాటం చేసిన గొప్ప మానవతావాది అంటూ తెలియజేశారు వారి జీవితాన్ని ఎంతో మంది ప్రేరణగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తున్నారు తన ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా నడుస్తామని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో టీ.మహాదేవ్ పోర్ల రాజు వి.వెంకటేష్ తాయప్ప ఎస్. వెంకటేష్ నాగరాజు పి.లక్ష్మణ్ వి.శివ వి.శ్రీకాంత్ మహేష్ బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రై సైకిల్లు పంపిణీ

### వాస శ్రీనివాసరావు కుమారుడు ఎన్నారై వాస దిలీప్



మునగాల ప్రతినిధినీలగిరి వార్త: డిసెంబర్ 28

మునగాల:మునగాల గ్రామానికి చెందిన వాసా శ్రీనివాస రావు కళావతి దంపతుల కుమారుడు వాసా దిలీప్ మండల కేంద్రంలో ప్రజ్ఞా పాఠశాల నందు పాఠశాల స్థాయి విద్యను పూర్తి చేసి ఉన్నత చదువులు అభ్యసించి గత పది సంవత్సరాల క్రితం అమెరికాలో స్థిరపడి ఉన్నత స్థాయిలో ఉద్యోగం చేస్తూ తనపుట్టిన గ్రామ ప్రజలకు సేవచేయాలన్న ఆలోచనతో, దివ్యాంగుల కోసం 12 ట్రై సైకిళ్లను తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి శనివారం మండల కేంద్రంలోని శివాలయం దేవస్థానం నందు తన కుటుంబ సభ్యుల సమక్షంలో 12 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేయడం జరిగింది, అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎన్నారై వాస దిలీప్ మాట్లాడుతూ, తాను పుట్టి పెరిగిన ఊరికి ఈ ప్రాంతంలో పేద ప్రజల కోసం మరియు దైవ కార్యక్రమాల కోసం తన సంపాదించిన సంపాదనలో 10% వెచ్చించి ప్రతి సంవత్సరం ఇదే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు,ఈసందర్భంగా దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. కార్యక్రమంలో వాసా దిలీప్ యశస్విని దంపతులు, మరియు వాస శ్రీనివాసరావు కళావతి దంపతులు, గోవిందరావు పుష్పలత దంపతులతో పాటు పలువురు గ్రామస్తులుపాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

### మునగాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య






మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 28

మునగాల:భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల మునగాల మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు మండవ చంద్రయ్య, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మండవ చంద్రయ్య మాట్లాడుతూ.దేశంఆర్థికంగా క్లిష్ట సమయంగావున్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆర్థికరంగ నిపుణుడుగా,తన విద్యత్తునుప్రదర్శించారని కొనియాడారు.రిజర్వ్బ్యాంక్ గవర్నర్గా రెండు పర్యాయాలు ప్రధానిగా చెరగని ముద్ర వేసుకొని అందరి మన్నలను పొంది ప్రధానమంత్రి పదవికి వన్నెతెచ్చిన గొప్ప దూరదృష్టి కలిగిన నేతను కోల్పోవడం నిజంగా దురదృష్టకరమన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్,అనేక సందర్భాలలో తోడ్పాటు అందించర ని తెలంగాణరాష్ట్ర సాధనలో మన్మోహన్ సింగ్ పాత్ర కూడా చెరగనిఅధ్యాయం అన్నారు.భారతదేశంలో విశిష్ట వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరంఉన్నారు.అందుకే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కూడా జరుపుకోకుండా ఉండడం కాంగ్రెస్ పార్టీ సంతాప దినాలుప్రకటించడంతో ప్రతి కార్యకర్త మన్మోహన్ సింగ్ గారికి సంతాపదినాలలో నివాళు లర్పించాలని,ఈ సందర్భంలో కోరారు,కార్యక్రమంలో మాజీ విద్యాకమిటీ చైర్మన్ పనస పెద్ద శ్రీను, సిద్దుల నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ కాలనీ పిబ్రవరి నాటికి పూర్తి

### రాష్ట్ర హౌజింగ్ యమ్ డి వి.పి.గౌతమ్



నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఇందిరమ్మ మేడల్ కాలనీ ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి అవుతుందని రాష్ట్ర హౌజింగ్ యమ్.డి.వి పి.గౌతమ్ అన్నారు. శనివారం హుజూర్ నగర్ లోని ఇందిరమ్మ మోడల్ కాలనీలో నిర్మించే సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర హౌజింగ్ యమ్ డి వి పి గౌతమ్ పరిశీలించారు.ఈ సందర్భంగా హౌజింగ్ యమ్ డి మాట్లాడుతూ పిబ్రవరి చివరి నాటికి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకి అందజేసేలా చూడాలని అధికారులని ఆదేశించారు. గతంలో హౌజింగ్ మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్మించిన సింగిల్ బెడ్ రూమ్లు నిర్మించారని,కానీ మధ్యలో నిర్మాణం ఆగిపోయిందని తెలిపారు.మరల పదేళ్ళ తర్వాత నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,హౌజింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాలతో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 133 బ్లాక్ లలో 2,160 ఇండ్లు నిర్మించటం జరుగుతుందని, ఇప్పటి వరకు 66 బ్లాక్లలో నిర్మాణాలు చేయటం జరిగిందని,మిగిలినవి వివిధ దశలలో పెండింగ్లో ఉన్నాయని, స్లాబ్ పోయని బ్లాక్లకి రాబోయే 20 రోజుల్లో స్లాబ్స్ పూర్తి చేయాలని అన్నారు.ఈ నిర్మాణలపై ప్రతి వారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష నిర్వహిస్తు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. అవసరమైతే ఎక్కువ సిబ్బందిని, కూలీలను ఏర్పాటు చేసుకొని పిబ్రవరి నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకి అందజేసే విధంగా చూసుకోవాలని అధికారులని, కాంట్రాక్టర్ని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ శ్రీనివాస్ లు,హౌజింగ్ ఈ.ఈ ధర్మారెడ్డి , తహసీల్దార్ నాగార్జున రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి,హౌజింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి ఘననివాలి అర్పించిన నగేష్ నాయక్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అద్యక్షులు డి. నగేష్ నాయక్ మాదాపూర్ చందనాయక్ తండా కార్యలయం లో వారి మృతి కి సంతాపం తెలుపుతూ ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉన్నపుడు ఆయన డివంగతమాజీ ప్రధాని పీ.వీ నరసింహ రావు మంత్రి వర్గంలో ఆర్థిక మంత్రి గా ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ ఆర్థిక పురోగమనం నకు అద్భుతం గా అమోఘం, అపూర్వం గా పనిచేశాయని అని అన్నారు. అలాగే రెండు విడతలు కాంగ్రెస్ పార్టీ భారత దేశ ప్రధాని గా విజయవంతంగా ప్రభుత్వం ను చాకచక్యం తో నడిపిన ఘనాపాటి అని వారు భారత దేశం కు అందించిన విశిష్ట సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో పెద్దిశెట్టి ప్రసాద్, సురేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావేదికకు.. ప్రజలు కరువయ్యారు

### అధికారుల సమాచారం లోపమే దీనికి కారణం

### ఉపాధి హామీల్లో పేరుకుపోయిన సమస్యలను అధికారులు దాచి పెట్టారని గ్రామస్తుల మండిపట్టు..





మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 28

మునగాల. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీపథకం ద్వారా మండలంలో చేపట్టిన పనులవివరాలను ప్రజావేదికలో ప్రజల, ప్రజాప్రతినిధులసమక్షంలో వెల్లడించే సమావేశానికి సింగిల్ డిజిట్ సంఖ్యలో ప్రజలు హాజరు కాలేకపోయారు.దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలు ముక్తకంఠంతో మండిపడుతున్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావేదిక సమావేశంలో ప్రజలు హాజరు కాకపోవడంతో ప్రేక్షక పాత్రలో కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు కూర్చున్నారు. దీంతో ఆరోపణ వాదనలేకుండా అధికారులు తీర్మానం చేసి చేతులు దులుపుకున్నారు. ఇట్టి విషయంపై ఉన్నత అధికారులు స్పందించి నిర్లక్ష్యం వహించిన అధికారుల తీరుపై కఠినచర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మండల ఎస్సై ప్రవీణ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ



మునగాల: డిసెంబర్ 28

మునగాల: మునగాల మండల కేంద్రంలో ఎస్సైగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన రోజునుంచి మండలంలో, శాంతి భద్రతలపరిరక్షణలోభాగంగా. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేస్తూ.కులాలకు మతాలకు అతీతంగా నిర్వహించే పండుగలలో,ఎక్కడా ఎలాంటి ఇబ్బం దులూ లేకుండా ముందుస్తు. చర్యలు తీసుకుంటు సమావేశాలు నిర్వహించి అందరిని అప్రమత్తం చేస్తూ పండుగలు శోభ మాయంగా ఎలాంటి అపస్తృతులు జరగకుండా చర్యలు చేపట్టడం.రోడ్డుప్రమాదాలను నివారించేందుకు తగిన చర్యలు చేపట్టడం.యువతమత్తు,మధ్యం, కు బానిస లు కాకుండా. అవగాహన సదస్సులు నిర్వహించడం.నిత్యం గ్రామాల్లో గస్తీ నిర్వహించడం.సభలు సమావేశాలు ప్రశాంతంగా జరిగేందుకు తగినచర్యలు చేపట్టడం.మండలంలో.ఎక్కడా అసాంఘికకార్యకలాపాలు అవాంఛనీయసంఘటనలు జరగకుండా కృషి చేయడం మండలనాయకులు ప్రజా ప్రతినిధులు,అదికారులతో. సమన్వయంతో ముందుకు వెళ్లడం ఎక్కడాహింసకుతావు లేకుండా.తమసిబ్బందిని. అప్రమత్తంచేస్తూ అవకాశం ఉన్నంత వరకు. వివిధ సమస్యలతో. వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయడం.అనతి కాలంలోనే మండల ప్రజల అభిమానాన్ని చూరగొన్న మన మండల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ గారికి నా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు, తెలియజేస్తూ మరెన్నో ఉన్నతమైన పదవులను స్వీకరించాలని మనసారా ఆ భగవంతుని కోరుకుంటున్నామని, వేమూరి సత్యనారాయణ,ఈ సందర్భంగావారు ఓ ప్రకటనలో తెలిపారు.

## 19వ రోజు కొనసాగిన విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 19 వ రోజు కొనసాగిన విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపిన వారు బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి ఎర్రబెల్లి రఘునాథరావు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడపు రవీందర్ ఓయు జెఏసీ నేత రాజారామ్ యాదవ్ ఎస్టీటీ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధుసూదన్ రావు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి మద్దతు తెలిపినారు ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి రెగ్యులర్గా చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో కేజీబీవి స్పెషల్ ఆఫీసర్లు పావని శకుంతల కల్పన శిరీష పద్మ వసంత స్వప్న అజంతా వనిత లింగవ్వ శ్యామల స్వప్న ఇందిర సిబ్బంది అన్ని విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా దుప్పట్ల పంపిణీ

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి భద్రాచలం కార్యాలయం నందు క్రిస్మస్ సం దర్భంగా ఈరోజు వికలాంగులకు, వృద్ధులకు, అనాధలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచల పట్టణం లో అనేకమంది వికలాంగులు వృద్ధులు అనా ధలు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ సరిపోక చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అటువంటి వారికి మా పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి తోడుగా నిలుస్తుందని, నాకున్న దాంట్లోనే మేము సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈరోజు దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి సహకరించడం మనసున్న మానవతావాది శివ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శివ మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు మా సంస్థకు సహకరించి వికలాంగులకు వృద్ధులకు అనాధలకు అండగా నిలుస్తారని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరివర్తన యశోద ఫౌండేషన్ కమిటీ సభ్యులు కోట ప్రభాకర్, మారెం ఈశ్వర్ రెడ్డి, బర్ల జాన్ కుమార్, కొమ్మ గిరి నిహాల్, పాస్టర్ యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## మారు మ్రోగిన అయ్యప్ప శరణు ఘోష



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని నాయుడు పెట్రోల్ బంక్ సమీపంలో గల దివ్య చికెన్ సెంటర్ యజమాని కొండ్రెడ్డి నవీన్ రెడ్డి గృహంలో జరిగిన అయ్యప్ప మహా పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాదిమంది అయ్యప్ప స్వాములు ఈ మహా పడిపూజకు హాజరై అయ్యప్ప స్వామి నామ స్మరణతో భక్తి భావాన్ని చాటారు. గురు స్వామి కొల్లూరి యోగానంద్ భక్త బృందం ఆలపించిన అయ్యప్ప పాటలు భజనలు అందరిలో భక్తి భావాన్ని నింపాయి. ఈ సందర్భంగా 18 మెట్లున్న అయ్యప్ప స్వామి పడి వెలిగించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అయ్యప్ప మహా ప్రసాదాన్ని అందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



శనివారం సముద్రాల రాంబాబు కూతురు. స్వాతిక.సారీ ఫంక్షన్ పాల్గొని ఆశీర్వదించిన. గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్. రాజనాల శ్రీహరి.

## ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ప్రారంభం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న కొండ దేవయ్య పోలాస నరేందర్ రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణం లోని మొదటి బైపాస్ రోడ్డు లో గల మున్నూరు కాపు సత్రం ఎదురుగా ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయం శుక్రవారం రోజున రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ ఇరువురు కలిసి కార్యాలయాలను పారంభించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యాలయ ప్రారంభం అనంతరం జరిగిన సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం కార్య క్రమాలు నిర్వహించుటకు గాను వేములవాడ పుణ్యక్షేత్రం గల వేములవాడ అనుకూలంగా ఉంటుందన్న ఉద్దేశ్యం తో వేములవాడలో కార్యాలయం ప్రారంభించడం జరిగిందని కొండ దేవయ్య అన్నారు బీసీ లు ఐక్యంగా ఉండి మన సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని బీసీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా విద్య ఉపాధి పరంగా అభివృద్ధి చెందుతకు గాను మనమంతా పోరాడాలన్నారు గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు చేసిన వాగ్దానాలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నెర వేర్చాలన్నారు బీసీ జనాభా ప్రాతిపదికపై అన్ని ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కొండ దేవయ్య కోరారు సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నాయకులను మరియు నూతనంగా ఎన్నికైన పట్టణ బీసీ సాధికారిత సంఘం కార్యవర్గాన్ని సన్మానించడం జరిగింది
సమావేశంలో పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు తుపూకారి సత్తయ్య మరియు ప్రధాన కార్యదర్శి ఇళ్ళంధుల వెంకటేష్ ల తో పాటుగా రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం జనరల్ సెక్రటరీ జెల్ల పెల్లి వేంకటేశ్వర రావు సినిమా హీరో కిరణ్ గారు ఆరు చలపతి రావు గంగుల అంజలి యాదవ్ పోలాస వాసు అజయ్ కుమార్ పరమేశ్వర్ బొప్ప దేవయ్య ఒంటెల రత్నాకర్ గాజుల బాలయ్య మారం కుమార్ కూరగాయల కొమురయ్య కొండ కనకయ్య మైలారం రాము అమరగొండ అజయ్ దండు వినోద్ వంగ వంశీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### - సిపిఐ(ఎం)పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై.విక్రమ్



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 28:

ఖమ్మం అసెంబ్లీ పరిధిలో రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ పథకం ద్వారా అర్హుల అందరికీ ఇంటి స్థలాలు మరియు ఇల్లు కట్టుకోవడానికి ఒకసారి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ కు సిపిఐ (ఎం) పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తులు చేసిన వారిలో కొద్దిమందికి ఆన్ లైన్ చేయకపోవడంతో వారిని సర్వేను మినహాయింపు ఇవ్వడం సరికాదని తెలిపారు. వెంటనే కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేకంగా మరోసారి అర్హులైన వారికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చి వాటిని కూడా ఇందిరమ్మ పథకం కింద సర్వే నిర్వహించాలి అని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకపోవడంతో నిజమైన అర్హులకు ఈ పథకం వర్తింపు లేకపోవడం శోచనీయమని వెంటనే రేషన్ కార్డులు ఇచ్చి సర్వే నిర్వహించాలి అని డిమాండ్ చేశారు. ఇల్లు కట్టుకోవడానికి ఇచ్చే ఐదు లక్షలు కూడా విడతల వారిగా కాకుండా ఒకేసారి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో పలుచోట్ల ఇందిరమ్మ కమిటీ సభ్యుల పేరుతో రాజకీయ అవకాశవాదం కొద్దిమంది చోటా నాయకులు హడావుడి చేస్తున్నారు అని, ఈ పథకం రాజకీయాలకు అతీతంగా అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు శుక్రవారం. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ.జబ్బార్ , ఎస్.నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, షేక్.మీరా సాహిబ్, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, నగర నాయకులు భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, షేక్.నాగులు మీరా, బత్తిని ఉపేందర్ ,వజినేపల్లి శ్రీనువాసురావు, నర్రా రమేష్, బేగం , అమరావతీ, జీడిగుండ్ల వెంకన్న బాబు, గాలి వెంకటాద్రి, వీరభద్రం పాల్గొన్నారు.

## రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

### స్థానిక ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు జడ్పిటిసి, ఎంపీటీసీ" బొమ్మెర శ్రీనివాస్ డిమాండ్ చేశారు



నీలగిరి వార్త భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:

షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి (ఎస్సీ హెచ్ పి స్) కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో శనివారం ఎస్సీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశానికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాలు ఖమ్మం,వరంగల్, ఆదిలాబాద్,మహబూబ్ నగర్ 4 జిల్లాలు 86 మండలాలు సుమారు 10 లక్షల జనాభా కలిగిన ఎస్సీ కులాలకు జడ్పిటిసి,ఎంపిటిసి వార్డు సభ్యుల రిజర్వేషన్ లేకుండా జనరల్ లో కలపడం తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లు ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు రాజకీయ రిజర్వేషన్తో పాటు ఉద్యోగం, ఉపాధి, ఎస్సీ రైతుల అసైన్మెంట్ సాగుభూములకు, పోడు భూములకు ఆంక్షలు లేకుండా హక్కు పత్రాలు ఇచ్చి రైతు బంధు రైతు రుణం రైతు భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని ఎస్సీ నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలను గిరిజనేతరులుగా అపనింద వేసి అభివృద్ధికి దూరం చేయొద్దని ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో గత కెసిఆర్ ప్రభుత్వం హాయంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు అన్యాయం,అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ సలహాదారు సింగరేణి మైనింగ్ రిటైర్డ్ జిఎం అందేల ఆనందరావు, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజర్ ఎనగంటి కృపాకర్, సలిగంటి కొమరయ్య,కండె రాములు,ఇనుముల వెంకటేశ్వర్లు, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు చదలవాడ సూరి,మాదిగ ఐక్య సంఘాల వేదిక అధ్యక్షులు వేల్పుల భాస్కర్,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్, మేదినా లక్ష్మి, ఎనగంటి అర్జునరావు, ధనసుల పుడి భాస్కర్, దుర్గాప్రసాద్ ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.95 లక్షల టాటా ఏఐయూ బీమా చెక్కు పంపిణీ

### వైరాకు చెందిన లబ్ధిదారురాలికి అందజేత టాటా సంస్థ సేవలను కొనియాడిన రామసహాయం




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 28:

వైరాకు చెందిన చెరుకుపల్లి సీతయ్య అనే ఓ ప్రైవేటు చిరుద్యోగి అక్టోబర్ నెలలో తన ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై.. చనిపోగా అతడి కుటుంబానికి టాటా ఏఐయూ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన బీమా చెక్కును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అందజేశారు. జెడ్పీ సెంటర్లో గల టాటా ఏఐయూ కార్యాలయానికి ఎంపీ రఘురాం రెడ్డి శనివారం వెళ్లి.. కంపెనీ ఉద్యోగులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి రూ. 95 లక్షల చెక్కును మృతుడి భార్య చెరుకుపల్లి శైలజకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ టాటా కంపెనీ వారు ఇంత పెద్ద మొత్తంలో బీమా అందించి..బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని అన్నారు.

**రతన్ టాటాకు ఎంపీ నివాళి..**

ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా జయంతి సందర్భంగా టాటా ఏఐయూ ఆఫీసులో టాటా చిత్రపటానికి ఎంపీ రామసహాయం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ టాటా సంస్థ అంటే.. ప్రజలకు ఎనలేని నమ్మకం అని అన్నారు. వ్యాపారం, దాతృత్వంలో సాటి లేరని తెలిపారు. టాటా ట్రస్ట్ ద్వారా.. దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఇదే నమ్మకాన్ని, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో టాటా ఏఐయూ ఉన్నతాధికారి సురభి ముకుంద రామ, కాంగ్రెస్ నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఇతర అధికారులు, ఉద్యోగులు శ్వేత, వి.వినోద్ కుమార్, దేవరపు రమేష్, ఉప్పలయ్య, వరప్రసాద్, నాగేందర్ రెడ్డి, కే. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాక్ లాగ్ పోస్టులు అమ్ముకునే కుట్ర



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను అమ్ముకునే కుట్ర జరుగుతోందని తెలంగాణ నిరుద్యోగ రక్షణ జేఏసీ అధ్యక్షుడు మహిపాల్ అన్నారు. కామారెడ్డిలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో బ్యాక్ లాగ్ పోస్టులు అందుబాటులో ఉన్నాయన్నారు. కొందరు అధికారులు రాజకీయ పలుకుబడితో మెరిట్, రిజర్వేషన్లతో సంబంధం లేకుండా ఒక్కొక్క పోస్టుకు రూ.లక్షలు తీసుకుంటూ అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కామారెడ్డిలో కూడా ఈ కుట్రకు తెరలేపారన్నారు. దీనిని అడ్డుకునేందుకు తాను రాష్ట్రంలో పర్యటిస్తూ నిరుద్యోగులను చైతన్యపరిచే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు.



గాంధారి మండలం నేరల్ తండాలో జాగ్ భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ .
అత్యంత భక్తి శ్రద్దలతో పూజ లో పాల్గొని సుమారుగా 15 వేల మందితో కలిసి ప్రసాదాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే .

## జంతు వధశాలకు వేలం నిర్వహణ

### హనుమకొండ వరంగల్ కాజీపేట స్లాటర్ హౌస్ లకు బహిరంగ వేలం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బల్దియా పరిధిలోని వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలలో గల స్లాటర్ హౌజ్ ల నిర్వహణకు బహిరంగ వేలం ద్వారా అర్హులను ఎంపిక చేసినట్లు అదనపు కమిషనర్ జోనా తెలిపారు. ఈ సందర్భంగా శనివారం అదనపు కమిషనర్ ఛాంబర్ లో నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా 3 జంతు వధ శాల లకు చెందిన ఎంపికలు జరిపినట్లు ఇట్టి గడువు 1 జనవరి 2025 నుండి 31 డిసెంబర్ 2025 వరకు ఒక సంవత్సర కాల పరిమితికి వర్తిస్తుందని, వరంగల్ జంతు వధ శాలకు సంబంధించి 8 మంది వేలం లో పాల్గొనగా రూ.7 లక్షల 53 వేల కు జీ.సత్యనారాయణ, హన్మకొండ జంతు వధ శాలకు సంబంధించి 3 వ్యక్తులు వేలం లో పాల్గొనగా రూ.7 లక్షల 8 వేల కు సయ్యద్ జహంగీర్, ఖాజీపేట జంతు వధ శాలకు సంబంధించి 2 వ్యక్తులు వేలం లో పోటీ పడగ రూ.2 లక్షల 16 వేల కు మహమ్మద్ సర్వర్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా. రాజారెడ్డి వెటర్నరీ అధికారి డా.గోపాల్ రావు సానిటరీ సూపర్వైజర్ భాస్కర్ సుపరిండెంట్ దేవేందర్ జూనియర్ అసిస్టెంట్ స్వర్జన్ రాజు సిబ్బంది అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పైడిపల్లి లో డబుల్ బెడ్ రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్. నాగరాజ్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పైడిపల్లి లో గల రెండు పడకల గదుల ఇళ్లకు మరమ్మతులు చేసి దివ్యాంగులకు కేటాయించుటకు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ నగరంలోని పైడిపల్లి లో నిర్మించిన 70 రెండు పడక గదులను వారు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మౌలిక వసతులు, విద్యుత్ సౌకర్యం, ప్రహరి గోడ చిన్న చిన్న మరమ్మతులు త్వరితంగా చేయాలన్నారు. డబుల్ బెడ్ రూముల భవనం మూడు అంతస్తులు ఉన్నందున దివ్యంగుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిష సీఈవో రామిరెడ్డి, తజసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, గృహ నిర్మాణ, ఆర్ అండ్ బి శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.